విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జూన్ 15 : ఉద్యోగులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్ భవనంపై ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని శాఖల విద్యుత్ బిల్లు జీరో చేసేందుకు, విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. టీఎస్ రెడ్కో సంస్థ, విద్యుత్ శాఖ సంయుక్తంగా రూ.65 లక్షల నిధులతో 100 కిలో వాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. వినియోగాన్ని బట్టి అదనంగా మరో 200 కిలో వాట్ల సోలార్ పవర్ పానెల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, రెడ్కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులు పాల్గొన్నారు.

వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

ములుగురూరల్, జూన్15 : సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. శనివారం ములుగులో వైద్యాధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. పీహెచ్ సీలు, సబ్ సెంటర్లలో మందుల కొరత లేకుండా ముందస్తుగా మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది గ్రామాల వారీగా సర్వేలు నిర్వహిస్తూ వైద్యం అందించాలని సూచించారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది దుర్గారావు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆత్మీయ సమ్మేళనం

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పదో తరగతి విద్యార్థులు

హనుమకొండ : చిరునవ్వులు, ఆత్మీయ పలకరింపులు.. గురువుల సన్మానాలకు హనుమకొండలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్ వేదికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరులోని విజ్ఞానజ్యోతి విద్యాలయంలో 1997-98, 1998-99 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఆత్మీయంగా జరిగింది. 25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటి గురువులు నర్సింగరావు, దేవేందర్‌రావు, మల్లయ్య, బొజ్జ సురేందర్, సురేందర్, చక్రధర్, సుధాకర్, సూర్యనారాయణ, లక్ష్మీ రెడ్డి, యాదగిరి (గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్)కి శాలువాలు కప్పి సన్మానించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

టేకుమట్ల, జూన్15 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్, మహేందర్, సదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

LEASE/ RENT

★ హంటర్ రోడ్, దుర్గాదేవి కాలనీ యందు 1st Floor, 1300 Sft. Open Place Rent (or) లీజుకు ఇవ్వబడును. Cont: 6301853214.
NTW-00

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, స్పర్శ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

- అసంపూర్తిగా బ్రిడ్జి అప్రోచ్ పనులు
- రాంనగర్, లంబాడా తండాకు నిలిచిపోనున్న రాకపోకలు

వరదొస్తే రాస్తా బంద్

ఏటూరునాగారం, జూన్ 15 : మండలంలోని రామన్నగూడెం-రాంనగర్ మధ్య జీడివాగు బ్రిడ్జికి ఇరువైపులా చేపట్టిన అప్రోచ్ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో వర్షాకాలం వరదలు వస్తే రాంనగర్ వైపు వరద చేరి రాకపోకలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. జీడివాగుపై లో లెవల్‌కాజ్‌వే ఉండగా చిన్న వరద వచ్చినా మునిగిపోవడంతో రాకపోకలు స్తంభించేవి. కాగా, వాగుపై మూడేండ్ల క్రితం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బ్రిడ్జికి ఇరువైపులా పల్లంగా ఉండడంతో జీడివాగు పొంగినా, గోదావరి ఉప్పొంగినా చుట్టూ వరద చేరుకుంటుంది. ఈ క్రమంలో గత ఏడాది ప్రభుత్వం ఆర్ఆర్ఎం గ్రాంటు కింద రూ.6.30 కోట్లతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ సైతం యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించారు. రామన్నగూడెం వైపు 130 మీటర్లు, రాంనగర్ వైపు 240 మీటర్ల పొడవునా అప్రోచ్ రోడ్డు నిర్మాణం రెండున్నర మీటర్ల ఎత్తుతో చేపట్టాల్సి ఉంది. మట్టి జారిపోకుండా ఉండేందుకు ముందుగా ఒక వైపు 70 మీటర్లు, మరో వైపు 150 మీటర్ల పొడవునా రిట్టెనింగ్ వాల్ నిర్మించి కొంతమేర మట్టి నింపి నిలిపివేశారు. ప్రస్తుతం వర్షాలు పడి వరదలు వస్తే రోడ్డు మునిగి రాంనగర్, లంబాడా తండా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోనున్నాయి. బ్రిడ్జి లెవల్ వరకు అప్రోచ్ రోడ్డును రెండున్నర మీటర్ల ఎత్తు వరకు మట్టితో నింపి బీటీ వేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పనులు పూర్తిగా ఆగిపోవడంతో రాంనగర్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరదలు వస్తే ఆయా గ్రామాలకు ఉపాధ్యాయులు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. సరైన వైద్యం కూడా అందే అవకాశం లేదు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వల్లే కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి కనీసం పార్ట్ పే మెంటు కూడా ఇంకా జరుగకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని సమాచారం. ఈ విషయమై సంబంధిత ఏఈఈ వివరణ కోరగా పనులు పూర్తి చేయాల్సి ఉందని, రూ.1.50 కోట్లకు బిల్లు చేసి ప్రభుత్వానికి నివేదించామని ఇంకా విడుదల కాలేదన్నారు. ఇప్పటి వరకు కొంత మేర పని చేపట్టామని, మట్టి పోసి రోడ్డు ఎత్తు పెంచి కిందికి జారిపోకుండా రివిట్ మెంట్ కూడా చేయాల్సి ఉందన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ములుగురూరల్, జూన్ 15 : ప్రైవేట్ పాఠశాలలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ యువ మోర్చ మండలాధ్యక్షుడు జక్కుల కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎంఈవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీశ్ మాట్లాడారు. మాట్లాడుతూ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌లు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన వారినే ఉపాధ్యాయులుగా నియమించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ నియమాలను పాటిస్తూ విద్యార్థులకు తగిన మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఫీజుల పట్టికను నోటీస్ బోర్డులపై ఏర్పాటు చేయించాలని అన్నారు. స్కూల్ బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేయకుండా చూడాలని అన్నారు. నిబంధనలు పాటించకుండా విద్యా శాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల వంత పాడితే బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను చేపడుతామని ఎంఈఓకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, మహేష్, ప్రవీన్, ఉదయ్, ఫణి, సిద్దు, కృష్ణ, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మార్క్సిజమే సమస్యల పరిష్కారానికి మార్గం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు వెంకటేశ్

కృష్ణ కాలనీ, మే 15 : మార్క్సిజమే సకల జనుల సమస్యలకు పరిష్కార మార్గమని సీపీఎం రాష్ట్ర నాయకుడు జే వెంకటేశ్ అన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకుడు జే వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా వెంకటేశ్, బందు సాయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలతో ధరలు విపరీతంగా పెరిగాయని, పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి పేదల నడ్డివిరుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు కేవలం సంక్షేమ పథకాల వరకే పరిమితమయ్యాయని, అందరికీ భూమి, ఇళ్ల స్థలాలు, విద్య వైద్య సౌకర్యాలు కనుమరుగవుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం దేవేందర్, రాజయ్య, శ్రీకాంత్, ప్రీతి, రమేశ్, గడప శేఖర్, మేకల మహేందర్, సీహెచ్ రవికుమార్, ఎం రాజేందర్, వంగాల విజయలక్ష్మి, కొండపాక రజిని, నూనెటి నరేశ్, భారతక్క, భిక్షపతి, గోపాల్, మల్లయ్య, ఈశ్వర్, మహేందర్ పాల్గొన్నారు.

మేడిగడ్డలో మరమ్మతులు

బరాజ్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు

మహదేవపూర్, జూన్ 15 : లక్ష్మి (మేడిగడ్డ) బరాజ్‌లో జరుగుతున్న మరమ్మత్తు పనులను శనివారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పరిశీలించారు. బరాజ్‌లో మొత్తం 85 గేట్ల కు గతంలో 77 గేట్లు ఎత్తగా ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ఏడో బ్లాక్‌లోని 11 గేట్లకు 10 (12, 13,14,15,16,17,18,19 ,22) గేట్లు ఇటీవల ఒక్కొక్కటిగా ఎత్తగా శుక్రవారం 21వ రేడియల్ గేట్‌ను అధికారులు ఎత్తారు. 20వ నంబర్ రేడియల్ గేట్‌ను కట్ చేసి తొలగిస్తున్నారు. విడిభాగాల తరలింపు ప్రక్రియ కొనసాగుతుంది. బరాజ్ దిగువన షీట్ ఫైల్స్, వరదతో చెల్లా చెదురుగా ఉన్న సీసీ బ్లాక్ రీ అరేంజ్‌మెంట్ పనులు జరుగుతున్నాయి. వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుకను తొలగిస్తున్నారు.

19న వాహనాల విడి పరికరాల వేలం

భూపాలపల్లి రూరల్, జూన్ 15: జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాహనాల విడి పరికరాలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 19న వేలం వేయనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలం పాట ప్రారంభమవుతుందని, రూ. 3000 రుసుము చెల్లించి, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో వేలం పాటలో పాల్గొని కొనుగోలు చేయవచ్చన్నారు. కొనుగోలు చేయని వారి రుసుమును తిరిగి చెల్లించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8712658170 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కామాంధుడిని ఉరితీయాలి

కాటారం, జూన్ 15 : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద రైస్ మిల్లులో ఆరేళ్ల చిన్నారిపై లైంగికదాడి చేసి హత్య చేసిన కామాంధుడిని ప్రజా కోర్టులో ఉరి తీయాలని మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మిల్లర్లు, ఇటుక బట్టీల యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ వేతనాలకు వలస కార్మికులను తీసుకొచ్చి పనిలో పెట్టుకోవడం వల్ల ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గత ఏడాది ఇటుక బట్టీలో బాలికపై ఇదే ఘటన జరిగినా అధికారులు, పోలీసులు అసమర్థతను ప్రదర్శించారని ఆరోపించారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం, రైస్ మిల్లు యజమాని రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణ కాలనీ, మే 15 : 11కేవీ మంజూరు నగర్ ఫీడర్‌పై చెట్లు కొట్టడం, ఉన్నందున నేడు (ఆదివారం) ఉదయం 7:30 నుంచి 11:30 వరకు జవహర్‌నగర్, 5 ఇంక్లైన్, మైసమ్మ కాలనీ, పుల్లూరురామయ్యపల్లి, మంజూరునగర్, బీసీ కాలనీ, జీఎంఆర్ వెంచర్, వెంగళరావు వెంచర్, కుందురుపల్లి ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ విశ్వాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంటు సరఫరా మరమ్మత్తుల నిమిత్తం వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన నగదుతో విద్యార్థులు

విద్యార్థులకు ఆర్థిక చేయూత

మహదేవపూర్, జూన్ 15 : మండలంలోని బొమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు కొట్టె సతీశ్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందించారు. తమ వంతుగా పాఠశాలలో చదువుతున్న 8 ,9,10వ తరగతి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం పూర్తయ్యేంత వరకు నెల నెలా రూ.200 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో సీఐల బదిలీ

ములుగు, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు సీఐలు బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎం రంజిత్‌కుమార్‌ను ఐజీ ఆఫీసుకు బదిలీ చేసి పస్రా సీఐ వీ శంకర్‌ను ములుగు సీఐగా నియమించారు. సీసీఎస్‌లో సీఐగా పనిచేస్తున్న అనుముల శ్రీనివాస్‌ను ఏటూరునాగారం సీఐగా నియమించి అక్కడ విధులు నిర్వహిస్తున్న మండల రాజును ఐజీ ఆఫీసుకు బదిలీ చేశారు. వెంకటాపురం(నూగూరు) సర్కిల్ సీఐగా పనిచేస్తున్న బండారి కుమార్‌ను ఐజీ ఆఫీస్‌కు బదిలీ చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీసీఆర్‌లో సీఐగా పనిచేస్తున్న ముత్యం రమేశ్‌ను వెంకటాపురం సీఐగా నియమించారు.

నేడు విద్యుత్ కోతలు

ములుగురూరల్, జూన్ 15 : ములుగు జిల్లా కేంద్రంతో పాటు ములుగు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్, విద్యుత్ లైన్ల మరమ్మత్తుల నిమిత్తం నేడు విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఏఈ సాయి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

విద్యార్థులకు సీఐ ఆర్థిక సాయం

ఏటూరునాగారం, జూన్ 15 : ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఇరువురు విద్యార్థులకు స్థానిక సీఐ రాజు రూ. 5 వేలు చొప్పున నగదు సాయం అందజేశారు. కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన ఆలం శ్వేత పంజాబ్‌లోని జలెందర్ నిట్‌లో ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఈడీలో సీటు పొందింది. అదే విధంగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కోడి శాంక పుదుచ్చేరిలోని నిట్‌లో ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఈడీలో సీటు రావడంతో జాయిన్ అయ్యారు. ఈ ఇద్దరు కూడా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడం ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువులకు ఆటంకం ఏర్పడుతున్నట్లు తెలుసుకున్న సీఐ శనివారం సాయం అందజేశారు. బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఈ సందర్భంగా సీఐ కోరారు. ఉపాధ్యాయులు చెంచయ్య, రవీందర్ పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న సీఐ రాజు

సర్పంచ్ రాజయ్య జయంతి..

చిట్యాల, జూన్ 15 : చిట్యాల దివంగత సర్పంచ్, డాక్టర్ మాసు రాజయ్య జయంతిని శనివారం మండల కేంద్రంలో డాక్టర్ మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం చిట్యాల సివిల్ దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వైద్యులు పృథ్వీ, వివేక్, స్టాఫ్ నర్సులు, ట్రస్టు నిర్వాహకులు రాకేశ్, పుల్ల సతీశ్, గురుకుంట్ల కిరణ్, రాజేందర్, కోడెల మహేశ్, గుండా దినేశ్, టేకు సతీశ్, లవన్, కట్కూరి సునీల్ పాల్గొన్నారు.

ఎర్రచెరువు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న నారాయణరెడ్డి

గ్యారెంటీ పథకాల అమల్లో ప్రభుత్వం విఫలం

బీజేపీ రాష్ట్ర నాయకుడు నారాయణరెడ్డి

మహదేవపూర్,జూన్ 15 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన గ్యారెంటీ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలకేంద్రంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా జరుగుతున్న ఎర్ర చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటినా అభివృద్ధి మాత్రం శూన్యమని ఆరోపించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు నత్త నడకన సాగుతున్నాయన్నారు. ఎర్ర చెరువుకు తూతూ మంత్రంగా కట్ట పోసి పనులు ముగించకుండా మినీ ట్యాంక్ బండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం హసన్‌పర్తి, ధర్మసాగర్ చెరువులను అభివృద్ధి చేసిందని, మంత్రి శ్రీధర్‌బాబు వాటిని పరిశీలించి ఈ చెరువులను సైతం అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. మేడిగడ్డ బరాజ్ ముంపు బాధితుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడప లక్ష్మీనారాయణ, కన్నెబోయిన ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.

గొత్తికోయలతో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో స్వర్ణలత

అర్హులైన లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలి

ఏటూరునాగారం, జూన్ 15 : మండలంలోని గుండెంగవాయి గొత్తికోయగూడెంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఐసీడీఎస్ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలింతలు, గర్భిణులు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు సూచించారు. బడీడు పిల్లలను బడికి మాత్రమే పంపించాలని, పనికి పెట్టుకోవద్దని సూచించారు. అనంతరం ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసీ విద్యాకేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలకలు, తినుబండారాలు, విద్యా కేంద్రానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీ విద్య, బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ, సీహెచ్ఎల్ సూపర్‌వైజర్ సుదర్శన్, ప్రియ నేస్తం ట్రస్ట్ వ్యవస్థాపకుడు నాగరాజు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

సాయం అందజేస్తున్న ఎస్ఐ

తాడ్వాయి, జూన్ 15 : నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మండలంలోని నార్లాపురం, బయ్యక్కపేట గ్రామాల్లో శనివారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలతో ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. దొంగతనాలు ఎక్కువగా సీసీ కెమెరాలు లేని గ్రామాల్లోనే జరుగుతున్నాయని, ప్రజలందరూ సహకరించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతుగా రూ. 2 వేలు గ్రామపెద్దలకు అందజేశారు.

అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

వెంకటాపురం (నూగూరు), జూన్ 15 : మండల పరిధిలోని సూడిబాక గ్రామంలో శనివారం కాఫెడ్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సూడిబాక పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణరావు మూఢనమ్మకాలతో కలిగే ఇబ్బందులపై వివరించారు. మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం, వాజేడు కోఆర్డినేటర్లు గొంది హనుమంత్, కామేశ్ తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాల కరపత్రాలు ఆవిష్కరణ

వెంకటాపురం (నూగూరు), జూన్ 15 : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లపై ప్రచారం చేస్తున్న కరపత్రాన్ని శనివారం మండల తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కళాశాలకు అవసరమైన ఏర్పాట్లను తమ పరిధిలో అందించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇన్‌చార్జి అమ్మిని శ్రీనివాస్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, ఆర్ఐ మల్లయ్య తదితరులు ఉన్నారు.

'ఆదివాసీలకు హక్కుపత్రాలు ఇవ్వాలి'

వెంకటాపురం (నూగూరు) , జూన్ 15 : కుమ్రం భీం కాలనీలోని ఆదివాసీల సాగులో ఉన్న భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీల ఆధ్వర్యంలో భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలని చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పలు ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు చింతసోమరాజు, సాయిదొర, ప్రతాప్, మునేశ్వరావు తదితరులు ఉన్నారు.

అండర్ గ్రౌండ్ మైన్స్ మూసివేసే కుట్రను అడ్డుకుంటాం

భూపాలపల్లి రూరల్, జూన్ 15: అండర్ గ్రౌండ్ మైన్స్ మూసివేసే కుట్రను అడ్డుకుంటామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 ఇంక్లైన్‌లో ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్